

## ప్లాస్టిక్ నిషేధిద్దాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం

హత్నూర మండలంలోని నస్తీపూర్ గ్రామ పంచాయతీలో మంగళ వారం రోజున స్వచ్ఛతా హీ సేవ 2026 లో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో వాడే ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో స్టీల్ గ్లాసులు, బాటిళ్లు, పాత్రలు కొనడం జరిగింది.

వివరాలు 2లో




బుధవారం 30 సెప్టెంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:06



# ఆయిల్ పామ్ సాగులో నాణ్యమైన మొక్కల ఉత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వాలి

## - నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలి

## - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :--**

జిల్లాలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడంతో పాటు రైతులకు నాణ్యమైన మొక్కలు అందించేందుకు నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. ఆయిల్ పామ్ సాగులో నాణ్యమైన మొక్కలు, శాస్త్రీయ పద్ధతుల్లో పెంపకం, సరైన నీటి యాజమాన్యం కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం రైతులకు ఆయిల్ పామ్ మొక్కకు రూ.193 చొప్పున రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు.మంగళవారం ఝరాసంగం మండలం పోటిపల్లి గ్రామంలో గోద్రెజ్ అగ్రోవేట్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆయిల్ పామ్ నర్సరీని జిల్లా కలెక్టర్ సందర్శించారు.

మిగతా 2 లో

# ఎంపీఓ పోస్టు ఖాళీ.. పంచాయతీ పనులకు బ్రేక్!




## - కొండాపూర్ మండలంలో 24 గ్రామ పంచాయతీలకు ఇబ్బందులు..

## - ఎంపీఓ, సూపరింటెండెంట్ లేక పరిపాలనలో జాప్యం..

## - పంచాయతీ కార్యదర్శులపై సమయపాలన పాటించడం లేదనే ఆరోపణలు..

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

కొండాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఎంపీఓ (మండల పంచాయతీ అధికారి) పోస్టును వెంటనే భర్తీ చేయాలని మండల ప్రజలు, పంచాయతీ వర్గాలు కోరుతున్నారు. మండలంలో ఎంపీఓతో పాటు సూపరింటెండెంట్ పోస్టు కూడా ఖాళీగా ఉండటంతో 24 గ్రామ పంచాయతీలకు సంబంధించిన పరిపాలనా పనులు సక్రమంగా ముందుకు సాగడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

మిగతా 2 లో

# ఆయిల్ పామ్ సాగులో నాణ్యమైన మొక్కల ఉత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి





నర్సరీలో మొక్కల పెంపకం, నిర్వహణ, నీటి యాజమాన్యం, మొక్కల నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,**

నర్సరీలలో మొక్కల పెంపకానికి నిర్దేశించిన ప్రమాణాలు, నీటి యాజమాన్యం, ఎరువుల వినియోగం, మొక్కల ఆరోగ్యం తదితర అంశాలను ఉద్యాన శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. రైతులకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన మొక్కలు మాత్రమే అందేలా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం రైతు ఉత్పత్తిదారుల సంస్థ (ఎఫ్ పి ఓ) కార్యకలాపాలపై కలెక్టర్ సమీక్షించారు. రైతులు, ఎఫ్ పి ఓ ఎఫ్ పిఓ లను మరింత బలోపేతం చేయడంతో పాటు పంటల నిల్వ, మార్కెటింగ్ సౌకర్యాలను మెరుగుపరిచేందుకు రెండు ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం ద్వారా సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ స్థలంలో కోల్డ్ స్టోరేజ్ వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా రైతులకు, ఎఫ్ పిఓలకు మరింత ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.

అంతకు ముందు అధికారులు నర్సరీ వివరాలను కలెక్టర్‌కు తెలియజేసారు. 60 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ నర్సరీలో సుమారు 3 లక్షల ఆయిల్ పామ్ మొక్కల ఉత్పత్తి సామర్థ్యం ఉందని తెలిపారు. నర్సరీ ఏర్పాటుకు ప్రభుత్వం ద్వారా రూ.35,36,154 సబ్సిడీ అందించినట్లు వివరించారు.ఆయిల్ పామ్‌లో ప్రైమరీ, సెకండరీ నర్సరీల నిర్వహణ ఎంతో కీలకమని, ప్రైమరీ నర్సరీలో మొక్కలను సుమారు 90 రోజుల పాటు పెంచి అనంతరం సెకండరీ నర్సరీకి తరలిస్తారని, ప్రస్తుతం ప్రైమరీ నర్సరీలో సుమారు 1.47 లక్షల మొక్కలు ఉన్నట్లు వివరించారు. సెకండరీ నర్సరీలో రైతులకు పంపిణీ చేసే వరకు సుమారు 9 నెలల పాటు మొక్కలను పెంచుతారని, ప్రస్తుతం అక్కడ 2.70 లక్షల మొక్కలు ఉన్నట్లు తెలిపారు.రైతులకు పంపిణీ చేసే సమయంలో ఆయిల్ పామ్ మొక్కలు 1012 నెలల వయస్సు, సుమారు 11.2 మీటర్ల ఎత్తు, 2025 సెం.మీ. కాండం చుట్టుకొలత (గిర్త్), 1012 ఆరోగ్యకరమైన ఆకులు కలిగి ఉండేలా నాణ్యతా ప్రమాణాలను పాటించాలని జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వర్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి పి. సోమేశ్వర్ రావు, ఉద్యాన అధికారులు పండారి, కె. సునీత , అదనపు వ్యవసాయ అధికారి వైద్యనాథ్, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, శైలజ, కేవీకే శాస్త్రవేత్త, గోద్రెజ్ అగ్రోవేట్ నర్సరీ మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఏజీఎం ఈశ్వర్ రెడ్డి, హెచ్ఈఓ సతీష్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీఓ పోస్టు ఖాళీ.. పంచాయతీ పనులకు బ్రేక్!

మొదటిపేజీ తరువాయి

ఎంపీఓ లేకపోవడంతో గ్రామ పంచాయతీల పనితీరును పర్యవేక్షించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై కూడా పర్యవేక్షణ కొరవడుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొందరు పంచాయతీ కార్యదర్శులు సమయపాలన పాటించడం లేదని, మరికొందరు కార్యాలయాలకు సక్రమంగా హాజరు కాకుండా ఒకటి, రెండు గంటలు మాత్రమే ఉండి వెళ్లిపోతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.దీంతో గ్రామ పంచాయతీలకు సంబంధించిన ప్రజా సమస్యలు, ధ్రువపత్రాలు, పారిశుధ్యం, పంచాయతీ పరిపాలన తదితర పనుల్లో జాప్యం ఏర్పడుతోందని ప్రజలు పేర్కొంటున్నారు. పంచాయతీ కార్యదర్శుల హాజరు, సమయపాలనపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, గ్రామ పంచాయతీల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.24 గ్రామ పంచాయతీల పరిపాలన సజావుగా సాగేందుకు కొండాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఖాళీగా ఉన్న ఎంపీఓ, సూపరింటెండెంట్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# ప్లాస్టిక్ నిషేధిద్దాం, పర్యావరణాన్ని కాపాడుకుందాం

మొదటిపేజీ తరువాయి




ఈ సందర్భంగా సర్పంచ్ ప్రమీల సాయిలు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు. అందులో భాగంగానే మొదటగా ఆ మంచి పద్ధతి మనతోనే మొదలై ఊరంతా ఈ స్టీల్ వాడకాన్ని పెంచాలనే సంకల్పంతో ఉన్నామన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ప్రమీల సాయిలు,ఉపసర్పంచ్ మహేందర్, గ్రామ కార్యదర్శి యాదయ్య, వార్డు సభ్యులు కళ్యాణ్ రాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు, వాలంటీర్ ప్రవళిక,యాదయ్య,స్వామి, రమేష్,ప్రవీణ్,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ..టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక బోధన

## పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య

**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 29:**





పదో తరగతి విద్యార్థుల విద్యా ప్రగతిని మెరుగుపరచడంతో పాటు, వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సాంబయ్య తెలిపారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ,విద్యార్థుల అభ్యసన స్థాయిని గుర్తించి, ప్రతి సబ్జెక్టులో ముఖ్యమైన అంశాలపై ప్రత్యేక శ్రద్ధతో బోధన అందిస్తున్నామన్నారు. ఉదయం పాఠశాల సమయానికి ముందు, సాయంత్రం పాఠశాల అనంతరం నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక తరగతుల్లో సందేహ నివృత్తి, పునశ్చరణ, ప్రశ్నపత్రాల సాధన, పరీక్షా విధానంపై అవగాహన కల్పిస్తున్నారు.వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ, ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఈ రోజు పదో తరగతి విద్యార్థులకు గణితంపై ప్రత్యేక తరగతిని నిర్వహించి, ముఖ్యమైన అంశాలపై ప్రత్యేకంగా బోధన అందించారు.విద్యార్థులు క్రమం తప్పకుండా ప్రత్యేక తరగతులకు హాజరై, ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రత్యేక తరగతులకు క్రమం తప్పకుండా పంపించి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సింహా రెడ్డి, ఖదీర్ పాషా, విజయ్, శైలజ, అర్చన, రాధిక, నవనీత తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా విజేతలకు గీతం ఘన సత్కారం ఇదే స్ఫూర్తితో మున్ముందూ రాణించాలి

**పటాన్ చెరు(ప్రజాజ్యోతి)**





క్రీడా, సాంస్కృతిక పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ విద్యార్థులను మంగళవారం విశ్వవిద్యాలయ నాయకత్వం ఘనంగా సత్కరించింది, భవిష్యత్తులో ను పోటీల్లోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించింది.గీతం విశాఖపట్నం ప్రాంగణంలో సెప్టెంబర్ 26, 27 తేదీల్లో నిర్వహించిన డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి మెమోరియల్ అంతర్ విశ్వవిద్యాలయ పోటీల్లో హైదరాబాద్ విద్యార్థులు సత్తా చాటారు. గీతం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణాలకు చెందిన సుమారు 555 మంది విద్యార్థులు వాలీబాల్, బాస్కెట్‌బాల్, క్రికెట్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, చెస్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్‌తో పాటు పలు సాంస్కృతిక పోటీల్లో పాల్గొన్నారు.అథ్లెటిక్స్‌లో హైదరాబాద్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. పురుషుల జట్టు 200, 1500 మీటర్ల పరుగులు, 4×100 మీటర్ల రిలే, షాట్‌పుట్‌లో స్వర్ణ పతకాలు సాధించగా.. మొత్తం ఏడు పతకాలు దక్కించుకుంది. మహిళల జట్టు 100, 200, 1500 మీటర్ల పరుగులు, 4×100 మీటర్ల రిలేల్లో స్వర్ణాలతో పాటు వివిధ విభాగాల్లో రజత, కాంస్య పతకాలు సాధించి మొత్తం పది పతకాలు గెలుచుకుంది.టీమ్ ఈవెంట్లలో టేబుల్ టెన్నిస్, లాన్ టెన్నిస్, వాలీబాల్, మిక్స్‌డ్ డబుల్స్ పికిల్‌బాల్‌లో గీతం జట్లు రజత పతకాలు సాధించాయి. సాంస్కృతిక విభాగంలో బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, కల్చరల్ ఛాంపియన్‌షిప్‌లో ప్రథమ బహుమతులు దక్కించుకోగా, పాశ్చాత్య, శాస్త్రీయ నృత్యాలు, స్కిట్లలో ద్వితీయ స్థానాలు సాధించారు.గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ తదితరులు విజేతలకు పతకాలు, ట్రోఫీలు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

# పరిశుభ్రతకు ప్రజల సహకారం అవసరం తడి,పొడి చెత్త బుట్టలు, రేషన్ కార్డుల పంపిణీ,,

**శివ్వంపేట ప్రజాజ్యోతి సెప్టెంబర్ 29:**

పరిశుభ్రమైన గ్రామంగా శివ్వంపేటను తీర్చిదిద్దేందుకు ప్రజల భాగస్వామ్యం అవసరమని గ్రామపంచాయతీ పాలకవర్గం పేర్కొంది. శివ్వంపేట గ్రామంలో తడి,పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు చెత్త బుట్టలను పంపిణీ చేయడంతో పాటు అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేశారు.సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, ఉపసర్పంచ్ ఇసుగారి మల్లేశం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొని ప్రజలకు చెత్త బుట్టలను పంపిణీ చేశారు.ఇంటి వద్దే తడి,పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమాదేవి,వార్డు సభ్యులు,మాజీ వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సైదాపూర్ పాఠశాల నుంచి ఉపాధ్యాయుల బదిలీలు నిలిపివేయాలి..

## - వర్క్ అడ్జస్ట్‌మెంట్ పేరుతో టీచర్లను తొలగించొద్దు: సర్పంచ్ రాధిక రామగౌడ్

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

సైదాపూర్ గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వర్క్ అడ్జస్ట్‌మెంట్ పేరుతో ఇతర పాఠశాలలకు బదిలీ చేయడం సరికాదని సైదాపూర్ సర్పంచ్ రాధిక రామగౌడ్ అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు బోధనకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఉపాధ్యాయులను అదే పాఠశాలలో కొనసాగించాలని ఆమె కోరారు.మంగళవారం సంగారెడ్డిలో జిల్లా విద్యాశాఖాధికారి రోహిణిని కలిసి సర్పంచ్ రాధిక రామగౌడ్ వినతిపత్రం అందజేశారు. సైదాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వర్క్ అడ్జస్ట్‌మెంట్ పేరుతో తొలగించకుండా, వారిని అదే పాఠశాలలో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.గతంలో తెలుగు పండిట్‌గా బోధిస్తున్న ఉపాధ్యాయుడిని వర్క్ అడ్జస్ట్‌మెంట్ పేరుతో ఇతర పాఠశాలకు బదిలీ చేశారని తెలిపారు. తాజాగా హిందీ పండిట్‌ను కూడా బదిలీ చేసేందుకు ఉత్తర్వులు జారీ అయ్యాయని, వాటిని తక్షణమే నిలిపివేయాలని కోరారు. సైదాపూర్ గ్రామం వెనుకబడిన ప్రాంతంలో ఉండటంతో విద్యార్థుల విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని పాఠశాలలో అవసరమైన ఉపాధ్యాయులను కొనసాగించాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.



# రబీ సీజన్ శనగ విత్తనాల పంపిణీకి ఏర్పాట్లు

**రాయికోడ్ సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):**

రబీ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు సబ్సిడీపై శనగ విత్తనాలను పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి సారిక తెలిపారు. ఈరోజు నుంచి శనగ విత్తనాల పంపిణీ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌బీఈజీ452 రకం శనగ విత్తనాలను 25 కిలోల బ్యాగ్‌కు రూ. 1,500 ధరకు రైతులకు అందించనున్నట్లు తెలిపారు. విత్తనాలు పొందేందుకు రైతులు ఆధార్ కార్డు జిరాక్స్,పట్టా పాస్‌బుక్ జిరాక్స్ తీసుకురావాలని సూచించారు. రైతులకు టోకెన్ల జారీ కోసం రాయికోడ్ రైతు వేదిక వద్ద ఏఈఓ నిఖిలేష్,రాయికోడ్ చౌరస్తా వద్ద ఏఈఓ శివకుమార్ అందుబాటులో ఉంటారని తెలిపారు. మండలంలోని రైతులు అవసరమైన ధ్రువపత్రాలతో సంబంధిత కేంద్రాలకు హాజరై టోకెన్లు పొందాలని వ్యవసాయ అధికారులు సూచించారు.



# బీఆర్ఎస్ పార్టీ నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే మాణిక్ రావు

**జహీరాబాద్, సెప్టెంబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్)**

ఇటీవల న్యాల్కల్ మండలం చల్కి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకు లను ఎమ్మెల్యే మాణిక్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు జరిగిన సంఘటన వివరాలను ఎమ్మెల్యే కు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే పోలీస్ అధికారులతో మాట్లాడి విచారణలో నిష్పక్ష పాతంగా వ్యవహరించాలని సూచించారు. కష్టకాలంలో ప్రతి నాయకుడికి, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని, న్యాయపరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే మాణిక్ రావు స్పష్ట మైన హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేతో పాటుగా మాజి మండల పార్టీ అధ్యక్షులు నరసింహ రెడ్డి, మాజి సర్పంచ్ లు రవి కుమార్, మారుతి, నాయకులు అశోక్, కైరత్ పటేల్, అంజి, శ్రీనివాస్ రెడ్డి, దత్తు, తదితరులు ఉన్నారు.



# టీడబ్ల్యూజేఎఫ్ నూతన కార్యవర్గానికి బాపు మల్ శెట్టి సన్మానం

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి:**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నూతన కార్యవర్గానికి నారాయణఖేడ్ టీఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ బాపు మల్ శెట్టి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం తన స్వగృహంలో టీడబ్ల్యూజేఎఫ్ నారాయణఖేడ్ డివిజన్ నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాపు మల్ శెట్టి మాట్లాడుతూ..





సమాజంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రజా సమస్యలను వెలికితీసి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు పనిచేస్తూ ప్రజా సమస్యలకు పరిష్కారం లభించేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన టీడబ్ల్యూజేఎఫ్ కార్యవర్గం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని, జర్నలిస్టుల సంక్షేమం కోసం మరింత ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మునిగాల మానిక్ ప్రభు, డివిజన్ అధ్యక్షుడు పుట్టి సంజీవ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రతాప్, ప్రధాన కార్యదర్శి యం.ఏ ఖైసర్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, సిద్ధారాం, కోశాధికారి ఇబ్రహీం, సహాయ కార్యదర్శులు డైనియల్, నాగ్ శెట్టి, మోహన్ రాథోడ్, ఈసీ సభ్యులు ప్రశాంత్, చోటు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు మాణిక్యం ముదిరాజ్, సంగమేష్ చారి, శివరాజ్, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఉద్యోగి మొక్కలు నాటి సంరక్షించాలి

**నారాయణఖేడ్, సెప్టెంబర్ 29, ప్రజాజ్యోతి:**

ప్రతి ఉద్యోగి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని వృక్షమిత్ర వ్యవస్థాపకులు, మాజీ ఆర్టీసీ ఈడీ ఎం.వి. రాఘవేంద్రరావు అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మంగళవారం నారాయణఖేడ్ ఆర్టీసీ డిపోలో వృక్షమిత్ర కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.వి. రాఘవేంద్రరావు మాట్లాడుతూ.. డిపోలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి, సిబ్బంది, కార్మికుడు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై ఉద్యోగుల్లో అవగాహన కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎంలు మధుసూదన్, బి.వి.రావు, డిపో మేనేజర్ వి.వి.ఎస్. సుబ్రహ్మణ్యం, ఎస్టీఐ నందులాల్, ఏఈఎం సుగుణాకర్, విజిలెన్స్ హెచ్‌సీ సత్యనారాయణతో పాటు డిపో ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కుంగ్- ఫూ లో రాణిస్తున్న మోడల్ స్కూల్ విద్యార్థులు

**వట్టిపల్లిసెప్టెంబర్ 29 ప్రజా జ్యోతి**

వట్పల్లి: కుంగ్ – ఫూ, కరాటే వంటి ఆత్మరక్షణ విద్యలో విద్యార్థినిలు రాణించడం ప్రశంసనీయమని ప్రిన్సిపల్ దీనా అన్నారు. సంగారెడ్డి పట్టణంలో నిర్వహించిన వారియర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ రాష్ట్రస్థాయి బెల్ట్ ఎగ్జామ్ లో పోతుల బొగుడ తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థినిలు పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచి గ్రాండ్ మాస్టర్ పోచయ్య చేతుల మీదుగా బెల్టులను సాధించారు. సాధించిన వారిలో బుష్రా, పార్వతి, బిందు శ్రీ, లక్ష్మి, మహేశ్వరి, శరణ్య, కీర్తి ఉన్నారు. వీరిని పాఠశాల ప్రిన్సిపల్ దీనా తోపాటు పిడి అరుణ, మాస్టర్ మురళి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని, చదివిన పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.



# మహిళలు ఆర్థికంగా ఎదగాలి: తహసీల్దార్. కే.శివ శ్రీనివాస్

## మహిళ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల పథకాలను

## సద్వినియోగం చేసుకోవాలి ఎంపీడీవో హరి నందన రావు

**కల్వేర్, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):**

మహిళలు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కల్హేర్ తహసీల్దార్ శివశ్రీనివాస్ సూచించారు. మంగళవారం కల్హేర్ మండల సమాఖ్య







ఆధ్వర్యంలో సీఆర్‌పీల శిక్షణా కార్యక్రమం, సర్వసభ్య సమావేశంతో పాటు జీఆర్‌సీ (గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సెంటర్) కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శివశ్రీనివాస్ మాట్లాడుతూ.. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. మహిళలు కష్టపడి తమ కుటుంబాలను అభివృద్ధి చేసుకుంటూ పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేయాలని సూచించారు. ప్రతి మహిళ ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. కల్హేర్ సర్పంచ్ కోడి గంగారాం, ఎంపీడీఓ హరినాథ్ మాట్లాడుతూ మహిళా సంఘాలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు మంజుల, శ్వేత, మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, కార్యదర్శి రేణుక, కోశాధికారి లక్ష్మి, సీసీలు సాయిలు, బేబీ, అకౌంటెంట్ శోభన్, గ్రామ సంఘాల ఓబీలు, వీఓలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ చెవిటితన దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన కార్యక్రమం

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ చెవిటితన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి ఆధ్వర్యంలో న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య







అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి బి. సౌజన్య హాజరై దివ్యాంగుల హక్కులు, వారికి అందుబాటులో ఉన్న న్యాయ సేవలు, ఉచిత న్యాయ సహాయం మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. దివ్యాంగులు, ముఖ్యంగా వినికిడి లోపం ఉన్న పిల్లలు తమ హక్కులను తెలుసుకొని, అవసరమైన సందర్భాల్లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని ఆమె తెలిపారు. సమాజంలో దివ్యాంగుల పట్ల సమానత్వం, గౌరవం మరియు సహానుభూతి కలిగి ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మురళీకృష్ణ, ఆర్.ఎం.ఓ. రవి కుమార్, ఈఎన్‌టీ విభాగాధిపతి, ఇతర వైద్యులు, సిబ్బంది, వినికిడి లోపం ఉన్న చిన్నారులు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల హక్కులు మరియు వారికి అందుబాటులో ఉన్న న్యాయ, వైద్య మరియు సంక్షేమ సేవలపై అవగాహన కల్పించారు.



# బాచేపల్లి బీసీ బాలికల హాస్టల్‌లో ఆరోగ్య శిబిరం

## వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యంపై విద్యార్థినులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి: డాక్టర్ జేబా

**కల్వేర్, సెప్టెంబర్ 29, ప్రజా జ్యోతి**

బాచేపల్లి బీసీ బాలికల హాస్టల్‌ను డాక్టర్ జేబా మంగళవారం సందర్శించి ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని వంటగది, స్టోర్‌రూమ్, సిక్‌రూమ్‌తో పాటు హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. ఈ





సందర్భంగా డాక్టర్ జేబా మాట్లాడుతూ తరగతి గదులు, పరిసరాలను ఎంత పరిశుభ్రంగా ఉంచుకుంటామో, వ్యక్తిగత ఆరోగ్యం, పరిశుభ్రతకు కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలని విద్యార్థినులకు సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎంతో శ్రద్ధతో చదువులకు పంపిస్తున్నారని, ఉపాధ్యాయులు సైతం విద్యార్థినుల భవిష్యత్తు కోసం ఎంతో కష్టపడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకోవడంతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థినులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేదా ఇతర ఇబ్బందులు ఎదురైనా, భోజనం సక్రమంగా లేకపోయినా వెంటనే ప్రిన్సిపాల్ లేదా వార్డెన్‌కు ఎలాంటి సంకోచం లేకుండా తెలియజేయాలని సూచించారు. ముఖ్యంగా జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తిన వెంటనే హాస్టల్ ప్రాంగణంలోని హెల్త్ వాలంటీర్‌ను సంప్రదించాలని డాక్టర్ జేబా తెలిపారు.

# చెట్టును ఢీకొట్టి వ్యక్తి మృతి

### అతివేగం..

### అజాగ్రత్తే మరణానికి కారణం..

### కొండాపూర్ ఎస్సై సోమేశ్వరి.

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

మండలంలోని మునిదేవినపల్లి గ్రామ శివారులో సోమవారం సాయంత్రం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై సోమేశ్వరి తెలిపిన వివరాల ప్రకారం.. మైతాబ్‌ఖాన్‌గూడ నుంచి చాకలి నరేష్ అనే వ్యక్తి తన వాహనంపై మునిదేవినపల్లి గ్రామ శివారు వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడుపుతూ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టాడు. ప్రమాదం తీవ్రంగా ఉండటంతో నరేష్‌కు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి సంబంధించిన వివరాలను సేకరించారు. మృతుడి భార్య చాకలి రాధిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కొండాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సోమేశ్వరి తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై విచారణ కొనసాగిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. నరేష్ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు.

